రోగులకు సరైన వైద్యం అందించాలి

- బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎస్‌కే నయీమ్

డాక్టర్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎస్‌కే నయీమ్, బీఆర్ఎస్ నాయకులు

కోదాడ, సెప్టెంబర్ 9 : విషజ్వరాలు, అంటు వ్యాధుల బారిన పడిన పట్టణ ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎస్‌కే నయీమ్ అన్నారు. పట్టణ ప్రభుత్వ దవాఖాన వైద్యుడు విజయ్‌కుమార్‌కు టీఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం ఆయన వినతిపత్రం అందించి మాట్లాడారు. మూడు నెలలుగా పట్టణ ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి ప్రమాదకర జ్వరాల బారిన పడి చికిత్స నిమిత్తం దవాఖానకు వస్తుంటే ఇక్కడ అవసరమైన మందులు లేక తిరిగి ప్రైవేట్ దవాఖానలకు వెళ్తున్నారన్నారు. సరైన సౌకర్యాలు, వైద్య పరీక్షల సౌకర్యం కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అబూబకర్, సుందర్రావు, వెంకట్, నాగరాజు, ఆరిఫ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానల్లో సదుపాయాల్లేవు : బీఆర్ఎస్

నడిగూడెం పీహెచ్ఎనీ ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నడిగూడెం, సెప్టెంబర్ 9 : ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సదుపాయాలు లేవని బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ కన్వీనర్ అనంతుల ఆంజనేయులు అన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సూచన మేరకు మండల కేంద్రంలోని పీహెచ్‌సీని సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. మండల కేంద్రంలోని దవాఖానను 30 పడకల ఆస్పత్రిగా మార్చారు కానీ రక్త పరీక్ష కేంద్రంలో టెక్నీషియన్ లేక నమూనాలను సూర్యాపేటకు పంపిస్తున్నారని దీని వల్ల రోగులకు వ్యాధి తీవ్రమై ప్రైవేట్ దవాఖానలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఫలితంగా రూ.లక్షలు ఖర్చవుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు బొల్లం శ్రీను, దాసరి శ్రీను, జలీల్, వీరస్వామి, సీతయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు బొనగిరి ఉపేందర్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, గురవయ్య, గురుస్వామి పాల్గొన్నారు.

దోమల నివారణ చర్యలపై దృష్టి సారించాలి

- డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్

నడిగూడెం : గురుకుల పాఠశాలను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్

నడిగూడెం, సెప్టెంబర్ 9 : దోమల నివారణ చర్యలపై దృష్టి సారించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నిరంజన్ అన్నారు. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో త్రిపురవరం పీహెచ్ఎనీ ఆధ్వర్యంలో సోమవారం చేస్తున్న దోమల మందు పిచికారీని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ సురేందర్, డాక్టర్ హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎం సుజాత, సునీత, లక్ష్మి, దుర్గాప్రసాద్, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, నర్సు నాగలక్ష్మి పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ

కోదాడ రూరల్ : మండల పరిధిలోని దోరకుంట శివారు నెమలిపురి పునారావాస కాలనీలోని సాంఘీక సంక్షేమ గురుకులంలో అనంతగిరి వైద్య, ఆరోగ్యశాఖ అధ్వర్యంలో సోమవారం పంచాయతీ సిబ్బంది దోమల నివారణ మందును పిచికారీ చేశారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్, పీహెచ్ఎస్ అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులు దరఖాస్తు చేసుకోవాలి : ఏడీఏ

దరఖాస్తులు పరిశీలిస్తున్న ఏడీఏ రవినాయక్

మఠంపల్లి, సెప్టెంబర్ 9 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులు సంబంధిత వివరాలను ఫొటోలతో కలిపి రైతు వేదికలో వ్యవసాయాధికారులకు సమర్పించాలని ఏడీఏ రవినాయక్ అన్నారు. పంట వివరాలు, గ్రామం, ఫోన్ నంబర్ వివరాలను వ్యవసాయ విస్తరణాధికారికి అందిస్తే తగు విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తుకు ఆధార్‌కార్డు, పట్టాదార్ పాస్‌బుక్, బ్యాంక్ పాస్ బుక్ జీరాక్సులు జత చేయాలని సూచించారు. కౌలు, పట్టాలేని భూములకు పరిహారం వర్తించదని స్పష్టం చేశారు.

సివ్యానాయక్ గండి వద్ద కొత్త బ్రిడ్జి నిర్మించాలి : శంభిరెడ్డి

సివ్యానాయక్ గండి వద్ద ప్రవహిస్తున్న నీటిని పరిశీలిస్తున్న సర్వారం పీఏసీఎస్ చైర్మన్ శంభిరెడ్డి, రైతులు

నేరేడుచర్ల(గరిడేపల్లి) సెప్టెంబర్ 9 : గరిడేపల్లి మండలంలోని కల్మల్‌చెరువు గ్రామ పంచాయతీ పరిధిలోని సివ్యానాయక్ గండి వద్ద రైతులు సౌకర్యార్థం కొత్త బ్రిడ్జి నిర్మించాలని సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి కోరారు. రైతులతో కలిసి రోడ్డుపై నీరు ప్రవహిస్తున్న ప్రాంతాన్ని సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకట్రామ్ నాయక్, నరేందర్ నాయక్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ బచ్చలకూరి కోటయ్య, రైతులు ఉన్నారు.

హైదరాబాద్ ప్రజావాణి రేపటికి వాయిదా

సూర్యాపేట, సెప్టెంబర్ 9 : మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించే ప్రజవాణి కార్యక్రమం మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో ముఖ్య సమావేశం కారణంగా రద్దు చేసినట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి మరుసటి రోజు 11వ తేదీన ప్రజావాణి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331762

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.
యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారి వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.
వివరాల కోసం సంప్రదించండి
Suryodaya Colony
Near Kamineni Hospital, LB Nagar
Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to
hrsribalajiads@gmail.com

సూర్యాపేట కలెక్టరేట్‌లో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్


సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, బీఆర్ఎస్ నాయకులు

సామాజిక చైతన్యాన్ని తీసుకొచ్చిన మహనీయుడు కాళోజీ

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, సెప్టెంబర్ 9 : ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం కాళోజీ జయంతి, తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, జడ్పీసీఈఓ అప్పారావు, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, సీపీఓ కిషన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాకవి అడుగుజాడల్లో నడువాలి : చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్ : ప్రజాకవి కాళోజీ అడుగుజాడల్లో నడువాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, పార్టీ పట్టణాధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, కౌన్సిలర్లు ఎస్‌కే.తాహేర్‌పాషా, మడిపల్లి విక్రమ్, కోఅప్షన్ సభ్యుడు రియాజుద్దీన్, బత్తుల రమేశ్, నాయకులు మారిపెద్ది శ్రీనివాస్, మురిశెట్టి శ్రీనివాస్, సుంకరి రమేశ్, అంగిరేకుల నాగార్జున, బొలిశెట్టి మధు, రేణుబాబు, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, ఎస్.కె.సల్మా మస్తాన్, బత్తుల జానియాదవ్, సయ్యద్, పూర్ణశశికాంత్, తాహేర్ తదితరులున్నారు.

- తుంగతుర్తి : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు. పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములుగౌడ్, గునిగంటి సంతోశ్, బొంకూరి మల్లేశ్, బొజ్జ సాయికిరణ్, కొండగడుపుల వెంకటేశ్, తడకమళ్ల మల్లికార్జున్, వీరూనాయక్ తదితరులు పాల్గొన్నారు.
- నేరేడుచర్ల : మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం బట్టు మధు, ఉపాధ్యాయులు ఉన్నారు.
- మునగాల : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మన్ జూలూరి గౌరిశంకర్ కాళోజీకి నివాళులర్పించారు. కందిబండ సత్యనారాయణ, పందిరి నాగిరెడ్డి, ఉప్పల యుగేంధర్ రెడ్డి, ఉడుం కృష్ణ, అర్వపల్లి శంకర్, గంధం సైదులు తదితరులు పాల్గొన్నారు.
- కోదాడ : పట్టణంలోని కేఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రమణారెడ్డి, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, పిచ్చిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భీమారావు, రత్నకుమారి, రమేశ్‌బాబు, వెంకట్‌రెడ్డి, మమత, విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్వీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో చైర్మన్ ఎస్‌వీ సైదయ్య కాళోజీకి నివాళులర్పించారు.
- నడిగూడెం : మండలంలోని జూనియర్ కళాశాలలో కాళోజీ చిత్రపటానికి ఎంపీడీఓ ఇమామ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయనాయక్ పాల్గొన్నారు.
- చిలుకూరు : చిలుకూరు మండలంలోని నారాయణపురం జడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయుడు గుజ్జుల నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు నివాళులర్పించారు.
- సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని ఇమాంపేట ఆదర్శ పాఠశాలలో ప్రిన్స్‌పాల్ శంకర్‌నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునగాల : కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మన్ జూలూరి గౌరిశంకర్

తుంగతుర్తి : కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య

పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : మురళీకృష్ణ

కోదాడటౌన్/కోదాడ రూరల్, సెప్టెంబర్ 9 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని బృందావన్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ సెంటర్ నిర్వాహకుడు మురళీకృష్ణ అన్నారు. పట్టణంలోని కోర్టు ఎదుట భవనంలో ఏర్పాటు చేసిన ట్రైనింగ్ సెంటర్‌ను సోమవారం ఆయన సందర్శించి అవగాహన కల్పించారు. పథకానికి అర్హత గల వారు ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసుకున్న అనంతరం ట్రైనింగ్ సెంటర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మాతంగి శైలజ, రేణుక, జి.సతీశ్, స్రవంతి, ట్రైనింగ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

'సహాయక చర్యలు భేష్'

కోదాడ, సెప్టెంబర్ 9 : నియోజకవర్గంలో వరద బాధితులను ఆదుకోవడంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి దంపతుల సహాయక చర్యలు భేష్ అని పీసీసీ డెలిగేట్ సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు వంగవీటి రామారావు అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు.

అంగన్‌వాడీ కేంద్రానికి చేయూత

పాలకవీడు, సెప్టెంబర్ 9 : మండలంలోని గుడుగుంట్లపాలెం అంగన్‌వాడీ -2 కేంద్రానికి అదే గ్రామస్తులు సోమవారం ఆర్థికసాయం అందించినట్లు టీచర్ కె.కళమ్మ తెలిపారు. యారెడ్లకమలమ్మ జ్ఞాపకార్థం గోపు బాలకృష్ణ రూ.50 వేలు, పుట్లూరి నాగిరెడ్డి రూ.30 వేలు, కిష్టపాటి లింగారెడ్డి రూ.10 వేలు అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాతలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

పోషన్ మహోత్సవం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 9 : మండలంలోని సోమారం గ్రామ అంగన్వాడీ-3 కేంద్రంలో పోషన్ మహోత్సవ సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీచర్ సంధ్య, రత్న ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో తడిసిన రేషన్ బియ్యం

తడిసిన రేషన్ బియ్యం

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 9 : పట్టణ పరిధిలోని దద్దనాల చెరువు కాలనీలో గల 32వ రేషన్ దుకాణంలో నిల్వ ఉన్న 35 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఇటీవల కురిసిన వర్షానికి తడిసి పోయాయని డీలర్ సంధ్యారాణి సోమవారం తెలిపారు. ఈ విషయాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు తెలియజేసినట్లు పేర్కొన్నారు.

చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి : సంపత్

అర్వపల్లి, సెప్టెంబర్ 9 : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని నేడు ఘనంగా నిర్వహించాలని రజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దేదిగామ సంపత్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పీడిత ప్రజల సంక్షేమం కోసం ఐలమ్మ పోరాటం మరువలేనిదని పేర్కొన్నారు.

విద్యార్థుల సేవా దృక్పథం అభినందనీయం : కలెక్టర్

సూర్యాపేట : నిత్యావసరాలు, బట్టలు, బియ్యంతో ఖమ్మం వెళ్తున్న వాసవీ క్లబ్ ఇంటర్నేషన్ సభ్యులు

సూర్యాపేట, సెప్టెంబర్ 9 : చిన్న వయస్సులోనే విద్యార్థులకు సేవా దృక్పథం, సామాజిక బాధ్యత కలిగి ఉండటం అభినందనీయమని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. వరద బాధితుల సహాయార్థం ఎంఎస్ఆర్, సెంట్రల్ స్కూల్ విద్యాసంస్థల విద్యార్థులు రూ.2.50 లక్షల చెక్కును సోమవారం కలెక్టర్‌కు అందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కొల్లు శ్రీనివాస్, డైరెక్టర్ బి. ప్రభాకర్, ప్రిన్సిపల్ ఉమా, శ్రీలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత

బొడ్రాయిబజార్ : ఖమ్మం వరద బాధితులకు వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో బట్టలు, నిత్యావసరాలు, బియ్యం అందించేందుకు సోమవారం తరలి వెళ్లారు. కార్యక్రమంలో క్లబ్ వీ104ఏ గవర్నర్ రాచర్ల కమలాకర్, జిల్లా ఇన్‌చార్జి అమ్మకు గౌరవం తెల్ల పల్లవి, ప్రొగ్రాం కో-ఆర్డినేటర్ పబ్బా గీత, సత్య సాయి సేవా సమితి సూర్యాపేట సభ్యులు ఉన్నారు.

అన్నప్రసాద వితరణ

జిల్లా కేంద్రానికి చెందిన అజయ్ జన సేన పార్టీ ఆధ్వర్యంలో 500ల మందికి అన్న ప్రసాదాన్ని అందజేశారు.

వరద బాధితులకు ఆర్థికసాయం

నేరేడుచర్ల : పట్టణానికి చెందిన యారవ సురేశ్ ఆధ్వర్యంలో ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సేకరించిన రూ.30వేల నగదును ఖమ్మం వరద బాధితుల కోసం మంత్రి తుమ్మల కుమారుడు యుగేంధర్‌కు మంత్రి కార్యాలయంలో సోమవారం అందజేశారు.

దుప్పట్లు పంపిణీ

కోదాడ రూరల్ : మండల పరిధిలోని కూచిపూడి వరద బాధితులు సుమారు 250 మందికి గ్రామానికి చెందిన మెట్టు వీరనారాయణ, మిత్ర బృందం సోమవారం దుప్పట్లు, బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శెట్టి సురేశ్ నాయుడు, మెట్టు పుల్లయ్య రాజ్యం, సుధాకర్ పాల్గొన్నారు.

'అల్లీపురం రోడ్డును పునరుద్ధరించాలి'

వరద నీటికి కొట్టుకుపోయిన అల్లీపురం రహదారి

మఠంపల్లి, సెప్టెంబర్ 9 : మండల పరిధిలోని అల్లీపురం రెవెన్యూ పరిధిలో గల పాత తండా రోడ్డు వరదకు కోతకు గురై వారం రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేద ని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తండా వాసులు మఠంపల్లి మండల కేంద్రానికి రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు.

సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రవీందర్‌నాయక్

నేరేడుచర్ల, సెప్టెంబర్ 9 : సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రవీందర్ నాయక్ అన్నారు. పట్టణంలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం పోలీసు కళాబృందంతో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దని, అనవసర బ్లూ లింక్‌లను క్లిక్ చేయొద్దని సూచించారు. అదే విధంగా లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీతారాంరెడ్డి, ఏఎస్ఐ సైదులు, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య ఉన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు పరామర్శ

దేవకమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోతె, సెప్టెంబర్ 9 : మండలానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గద్దె నరసింహారావు తల్లి దేవకమ్మ ఇటీవల మృతి చెందగా పార్టీ మండలాధ్యక్షుడు శీలం సైదులు సోమవారం ఆమె చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు పాషా, సిరికొండ మాజీ ఎంపీటీసీ కంపాటి వెంకన్న, ఉర్లుకొండ గ్రామశాఖ అధ్యక్షుడు కట్ల నర్సయ్య, గుండాల వీరస్వామి, దొడ్డి నగేశ్, నరేశ్, సతీశ్ పాల్గొన్నారు.

కోదాడలో పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో పూడిక పేరుతో పూర్తిగా తవ్వేసిన కాల్వ నిర్మాణం

తవ్వారు.. వదిలేశారు

- పూడిక తీత పేరుతో కోదాడ దుకాణాల ఎదుట కాల్వలు ధ్వంసం
- తిరిగి నిర్మించమంటే అధికారుల నిర్లక్ష్యపు సమాధానం

కాల్వను ధ్వంసం చేస్తున్న జేసీబీ

కోదాడ రూరల్, సెప్టెంబర్ 9: ఇటీవల భారీ వర్షాలకు కోదాడ పట్టణాన్ని వరదలు ముంచెత్తాయి. ప్రధాన రహదారులపై బహుళ అంతస్తుల సెల్లార్లలో గల దుకాణాల్లో నీరు చేరి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. దీంతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన మురుగు కాల్వల్లో పూడిక తీత పనులకు ప్రారంభించారు. ప్రధాన రహదారులపై గల దుకాణాదారుల ముందున్న కాల్వల్లో మురుగు పూడిక తీత పేరుతో మొత్తం ధ్వంసం చేసి అలాగే వదిలేశారు. తిరిగి కాల్వ నిర్మాణం ఎప్పుడు చేపడుతారని దుకాణాదారులు అడగ్గా.. 'తవ్వడం వరకే మా పని.. కాల్వ నిర్మాణం మీరే చేపట్టుకోవాల'ని నిర్లక్ష్యంగా అధికారులు సమాధానం చెప్తున్నారని సదరు దుకాణాదారులు వాపోతున్నారు. కాల్వ నిర్మాణానికి వేలల్లో ఖర్చు అవుతుందని, చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన అధికారుల తీరు ఉందని పలువురు దుకాణ యజమానులు లబోదిబోమంటున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్‌ను నమస్తే తెలంగాణ విలేకరి వివరణ కోరగా.. తాము కాల్వ స్పిల్ట్ మాత్రమే తీసివేశామని, దుకాణాదారులే కాల్వను నిర్మించుకోవాలని స్పష్టం చేశారు.

అధికారుల నిర్లక్ష్యానికి భారీ మూల్యం!

రాష్ట్రంలోనే పెద్ద మున్సిపాలిటీల్లో ఒకటిగా పేరున్న కోదాడ మున్సిపల్ కార్యాలయం చుట్టూ జరిగిన ఆక్రమణలను అధికారులు అడ్డుకోలేకపోయారు. అందువల్లే మొన్నటి వరదలకు కార్యాలయం పూర్తిగా నీట మునిగి విలువైన రికార్డులు ధ్వంసమయ్యాయని స్థానికులు అంటున్నారు. నాలాల ఆక్రమణలు అడ్డుకోక పోగా మామూళ్ల మత్తులో అధికారులు వారికి మద్దతు పలుకడంతోనే నేడు భారీ విపత్తు సంభవించిందని పట్టణ ప్రజలు మండి పడుతున్నారు.

కాల్వలు మున్సిపాలిటీనే నిర్మించాలి

కాల్వల పూడికతీత పేరుతో మున్సిపల్ అధికారులు మురుగు కాల్వలను పూర్తిగా ధ్వంసం చేశారు. ఇప్పుడు ఎవరి షాప్ ముందు వారిని కాల్వ నిర్మించుకోవాలని చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. దుకాణదారులు ప్రణాళిక లేకుండా ఇష్టారాజ్యంగా హెచ్చు తగ్గులుగా నిర్మించుకుంటే కాల్వ నీటి ప్రవాహం సరిగా లేక మళ్లీ మొదటికే వస్తుంది. ధ్వంసం చేసిన కాల్వను అధికారులే నిర్మించాలి.

– శ్రీనివాస్, దుకాణాదారుడు

సూర్యాపేట : 43వ వార్డులో అన్నదానం చేస్తున్న మున్సిపల్ కోఅప్షన్ సభ్యురాలు బత్తుల ఝాన్సీ రమేశ్

అన్నదానం

హుజూర్‌నగర్ రూరల్ : మిట్టగూడెంలో అన్నదానం ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి

నేరేడుచర్ల, సెప్టెంబర్ 9 : మండలంలోని పద్మావతి నగర్‌లో శ్రీసాయి అపార్ట్‌మెంట్‌లో ప్రతిష్ఠించిన గణేశ్ విగ్రహం వద్ద సోమవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చల కూరి ప్రకాశ్, కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి తదితరులున్నారు.

పులిచింతల జెన్కోలో పూజలు

- చింతలపాలెం : గణేశ్ నవరాత్రోత్సవాల్లో భాగంగా పులిచింతల ప్రాజెక్టు జెన్కో ఆవరణలో అధికారులు, ఉద్యోగులు వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు.
- బొడ్రాయిబజార్ : సూర్యాపేట పట్టణంలోని 43వ వార్డులో వీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహం వద్ద మున్సిపల్ కోఅప్షన్ సభ్యురాలు బత్తుల ఝాన్సీరమేశ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకులు బత్తుల రమేశ్, అన్నదాత వేముల వీరబాబు, మల్లేశ్, వీఆర్ఎస్ యూత్ సభ్యులు ఉన్నారు.
- కమిషనర్ పూజలు : మున్సిపల్ కార్యాలయ ఆవరణలో అధికారులు, సిబ్బంది ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహం వద్ద కమిషనర్ బి.శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు.
- తుంగతుర్తి : మండల కేంద్రంలోని శారదా నగర్‌లో గణేశ్ నవరాత్రోత్సవాల్లో భాగంగా వినాయకుడికి మాజీ ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్ పూజలు చేశారు.

సోదరభావంతో మెలగాలి : సీఐ

హుజూర్‌నగర్ : ప్రజలందరూ సోదరభావంతో మెలగాలని సీఐ చరమందరాజు అన్నారు. పట్టణంలోని లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, శ్రీనివాస్, సంజీవరెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

శోభాయాత్రను శాంతియుతంగా జరిగేలా చూడాలి